



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 24 ఏప్రిల్ 2026 పేజీలు : 04


### పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో

# రైతు ఆత్మహత్యా యత్నం..!

- బూదగవిలో వివాదం నడుస్తున్న భూమి కొలతల సమయంలో ఉద్రిక్తత
- రైతుకు ఉరవకొండలో ప్రాథమిక చికిత్స, జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు
- ఉద్రికత్తల నడుమే భూమికి కొలతలు పూర్తీ చేసి హద్దులు చూపిన అధికారులు



ఆత్మహత్యా యత్నం చేసిన రైతు మల్లికార్జున




రైతు తాగిన పురుగుల మందు

**ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

గత కొన్నేళ్లుగా వివాదం నడుస్తున్న భూమికి కొలతలు వేస్తున్న సమయంలో పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో భూమిపై తమకే హక్కు ఉందని చెబుతున్న రైతు మల్లికార్జున పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామంలోని ఉండబండ రస్తా పక్కనగల సర్వే నంబర్లు 313లోని 2.43 ఎకరాలు, 333-ఎ లోని 6.20 ఎకరాల భూమి విషయమై చాలా సంవత్సరాలుగా వివాదం నడుస్తుండగా భూమి తాము కొనగోలు చేశామని ఒకవర్గం, భూమి మాదేనని అగ్రిమెంట్లు కూడా రాసుకున్నామని చెబుతున్న మరొకవర్గం న్యాయం కోసం కోర్టును సైతం ఆశ్రయించినట్లు సమాచారం. ఈక్రమంలోనే పట్టాదారు అర్జీతో తహశీల్దార్ ఉత్తర్వుల మేరకు గురువారం రెవెనూ ్య ఇన్‌స్పెక్టర్ రామక్రిష్ణ, విలేజ్ సర్వేయర్ జాహ్నవి బృందం సీఐ మహానంది, ఎస్ఐ జనార్ధననాయుడు పోలీసు సిబ్బంది బందోబస్తు మధ్య భూమికి కొలతలు వేయడానికి ఉపక్రమించగా ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కోర్టులో కేసు నడుస్తున్న భూమికి కొలతలు వేయరాదని ఇది న్యాయం కాదని అడ్డుపడిన రైతు మల్లికార్జున తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేశాడు. దీంతో అక్కడ ఉద్రికత్తత నెలకొనగా రైతు కుటుంబీకుల అతన్ని ద్విచక్రవాహనంలో హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై 108 వాహనంలో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కాగా ఉద్రిక్తత నడుస్తుండగానే సదరు భూమిలో రెవెన్యూ అధికారులు కొలతలు పూర్తీ చేసి అర్జీదారునికి హద్దులు చూపడం విశేషంగా చెప్పాలి.

### ఆస్తి పన్ను వసూళ్లలో తాడిపత్రి మున్సిపాలిటీకి

# రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

- విజయవాడలో అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ



అవార్డు అందుకుంటున్న కమిషనర్ శివరామకృష్ణ

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రస్థాయిలో తాడిపత్రి పురపాలక సంఘం ప్రథమ స్థానం సాధించింది. విజయవాడలో నిర్వహించిన రివ్యూ సమావేశంలో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సి అండ్ డిఎంఏ పి.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్ చేతుల మీదుగా తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ ఇది తాడిపత్రి ప్రజల సహకారానికి, సిబ్బంది కృషికి దక్కిన గుర్తింపు అన్నారు. పారదర్శక పన్నుల వసూళ్లతో నగర అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని ఇలాగే కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

### విద్యుత్ బిల్లులను తగ్గించుకుంటూ

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావచ్చు

- అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- పామిడిలో పిఎం సూర్యఘర్ ముస్త్ బిజ్లీ యోజన మంజూరైన సోలార్ ప్యానెల్స్ పరిశీలన



సోలార్ ప్యానెల్స్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



చిన్నారులతో ముచ్చటిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**పామిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

పిఎం సూర్యఘర్ ముస్త్ బిజ్లీ యోజన పథకం ద్వార విద్యుత్ బిల్లులను తగ్గించుకోవటమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో బాగస్వాములు కావచ్చని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. పామిడి అంబేద్కర్ కాలనీలో పిఎం సూర్యఘర్ కింద మంజూరైన సోలార్ ప్యానెల్స్‌ను గురువారం సాయంత్రం పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కాలనీలోని గృహాలను సందర్శించి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అనంతరం లబ్దిదారులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలకు 2కేవి సోలార్ ప్యానెల్‌ను ఉచితంగా అమర్చటం జరుగుతుందని తద్వార రోజుకు 8 యూనిట్లు విద్యుత్ సరఫరా ఉత్పత్తి అవుతుందని తెలియజేస్తూ అర్హులందరూ ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలనీకి చెందిన లక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రభుత్వం 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్‌ను అందిస్తున్న నేపద్యంలో తన ఇంటిపై బాగంలో సోలార్ ఏర్పాటు చేసుకున్నానని ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఇదేక్రమంలో అక్కడున్న చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ విద్యతోనే దేశాభివృద్ధి సాద్యం అవుతుందని అందువల్ల మీరంతా బాగా చదువుకోవాలని వేసవికాలం ఎండ తీవ్రత అధికంగా ఉందని ఇంటి వద్దనే ఉంటూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇదిలావుండగా మండల పరిదిలోని సోరకాయలపేటలో యువరైతు భార్గవ్ పొలంలో డ్రోన్ ద్వార మందు పిచికారిని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. డ్రోన్ వినియోగంపై యువరైతు భార్గవ్ వద్ద పలు విషయాలపై ఆరా తీశారు. డ్రోన్ ద్వార తక్కువ సమయంలో ఎక్కువ ఎకరాలకు మందును పిచికారి చేయవచ్చు అని ఉద్యాన పంటలు పండ్ల మొక్కలు వరి పైర్లకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అక్కడి నుండి ఎద్దులపల్లికి చేరుకున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటిస్తూ చిన్నకారు రైతుల సంఘాల ద్వార ట్రాక్టర్, వ్యవసాయ యాంత్రిక పరికరాల ప్రయోజనాలపై ఆరా తీశారు. తక్కువ పెట్టుబడితో వ్యవసాయ పనులు చేసుకునేందుకు ఇలాంటి పరికరాలు ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు. దీంతో రీ సర్వేలో తలెత్తిన సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది పనితీరుపై అక్కడున్న రైతులు ఫిర్యాదు చేయగా స్పందించిన ఆయన గతంలో జరిగిన వాస్తవ స్థితిగతులను పరిశీలించి రైతుల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. పిహెచ్‌సీ వైద్య సిబ్బంది పనితీరుపై వైద్యాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. జలధార జలహారతి పనులను గుర్తించాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ తేజోష్ణ, తహశీల్దార్ షర్మిల, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్ధమనాయుడు, ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్, ఇరిగేషన్ డిఈ బలవరాజు, వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్ ద్వార మందు పిచికారిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



ఎద్దులపల్లి రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

### తీగ లాగితే....

# డొంక కదులుతోంది...

## స్టేట్ లెవెల్‌లో హనీ సంచలనం

- ❖ వలపు వల ఉచ్చులో వందలాది బాధితులు
- ❖ చేతులు మారిన రూ.కోట్లు
- ❖ ఖాకీల కీలక పాత్రతో రెచ్చిపోయిన గ్యాంగ్
- ❖ లీక్ అయిన పోలీసుల సంభాషణ
- ❖ ఇద్దరు సీఐలు వీఆర్ కు
- ❖ కాళ్ళ బేరానికి ఖాకీలు
- ❖ కటకటాల్లోకి ఐదుగురు ముఠా సభ్యులు
- ❖ నయా దందాలో విస్తుపోయే వాస్తవాలు



హనీ ట్రాప్ గ్యాంగ్ సభ్యులు



సీఐ రాజేంద్రనాథ



సీఐ శ్రీ హర్ష

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

***వలపు వయ్యారాలతో, మత్తయిన మాటలతో విసిరిన వలలో పడిన బాధితులు కుడితిలో పడిన ఎలుకలా కొట్టుకుంటున్నారు.. అనంతపురంలో వెలుగు జూసిన నయా హనీ ట్రాప్ దందా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయింది. ఈ మాయలో చీకటి కోణాలు వెలుగుజూస్తున్నాయి. అమాయకత్వాన్ని ఎరగా చూపి ముగ్గులోకి లాగి కోట్ల రూపాయలు బాధితుల నుండి గుంజేశారు. బెదిరింపులు, బ్లాక్ మెయిల్ తో నగదు లేకపోతే అప్పు ఉన్నట్లుగా ప్రామిసరీ నోట్లు రాయించుకోవడం కలకలం రేపుతోంది.***

హనీ ట్రాప్‌లో ధన, మాన, ప్రాణాలను కాపాడే పోలీసు అధికారులు, కొందరు సిబ్బంది కీలక పాత్ర పోషించారు. దీంతో వారి ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోయింది. అనంతపురం డిఐజి షిమోషీ గ్యాంగ్ తో సంబంధాలు ఉన్న ఆ ఇద్దరు సీఐలపై వేటు వేశారు. వేకెన్సీ రిజర్వ్ కు పంపుతూ ఉత్తర్వులు ఇచ్చారు. మరో ఇద్దరు పోలీసు అధికారులపై, మరో 10 మంది పోలీసు సిబ్బందిపై వేటు వేసేందుకు రంగం సిద్ధమైనట్లు విశ్వసనీయమైన సమాచారం. దీంతో జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ సాగింది. ఆ ఇద్దరు సీఐల పాత్ర ఏ మేరకు ఉంది. అధికారుల చర్యలకు మరో ఆ ఇద్దరు పోలీసు అధికారులు ఎవరు..? మరి కొందరు సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు. బదిలీలు చేస్తారా..? వీఆర్‌కు పంపుతారా..? ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు..? వీటిపై ఉత్కంఠ నెలకొంది. ఇలాంటి చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది. వారు బాధితులతో మాట్లాడిన ఫోన్ సంభాషణ తీరు, ఆడియోతో సహా బట్టబయలైంది. దీంతో తమ పేర్లు బయటకు పొక్కకుండా వారితో కాళ్ళ బేరానికి దిగడం విస్మయానికి గురిచేస్తోంది. అయితే ముఠా మధ్య రేగిన భేదభిప్రాయాలు, వాటా పంపకాల్లో తేడా, ఆధిపత్య పోరుతో హనీ ట్రాప్ దందా ముసుగు తొలిగిపోయింది. సంచలన విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చి ముఠాను కటకటాల పాలు చేశాయి. హనీ ట్రాప్ సాగిందిలా: అనంతపురం, రూరల్, రాప్తాడు ప్రాంతాలకు చెందిన చిన్ని రంగమ్మ, మల్లీశ్వరి, జయలక్ష్మి, అనంతకుమారి, రాజేష్ లతో పాటు మరికొందరు ముఠా సభ్యుల్లో వున్నారు. ట్రాప్ కు కథ, దర్శకత్వం, స్క్రీన్ ప్లే అంతా చిన్నిదే.. సమాజంలో గౌరవంగా, ఆర్థికంగా, సామాజిక హోదాలు, పరువుతో బతుకుతున్న వారిని లక్ష్యంగా చేసుకొని దందా కొనసాగించాయి. మధురమైన మాటలతో ఆకట్టుకొని ఇంటికి పిలిపించుకుంటారు. ఆ తర్వాత న్యూడ్ వీడియోలు, ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేస్తారు. సినిమాలను తలపించే సన్నివేశాలతో ట్రాప్: సినిమా సన్నివేశాలను మరిపించే పాత్రలు, హావ భావాలతో భర్త, అన్న, పిన్ని, మామ బంధువుల రోల్ తో మంచి సీన్లో ఎంటరవుతారు. న్యూడ్ ఫోటోలు, వీడియోలు చూపించి ఇవన్నీ కుటుంబ సభ్యులకు షేర్ చేస్తామని, పరువు ప్రతిష్టలకు హాని చేస్తామని బెదిరింపులకు పాల్పడి అందిన కాడికి దోచేస్తారు. ఇలా స్థాయిని బట్టి ధన, వస్తు, ఆస్తి రూపేణ రూ.5 నుండి రూ. 25 లక్షలు దోచేసారు. ఉచ్చులో పడిన బాధితులు: గార్లదిన్నెకు చెందిన బాధితుడు రూ.4.50 లక్షలు గుంజడంతో స్టేషన్ మెట్లు ఎక్కాడు అలాగే మరో గ్యాంగ్ కు చెందిన జయలక్ష్మి పై పాపంపేటకు చెందిన 70 ఏళ్ల వృద్ధుడు 4 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. రిటైర్ అయిన పశు సంవర్ధక శాఖ ఉద్యోగికి రూ.10 లక్షలు డిమాండ్ చేయగా రూ. 3 లక్షలకు డీల్ కుదిరింది. అలాగే నగరానికి చెందిన మరో బాధితుడి నుండి రూ. 28 లక్షల దాకా వాయిదాల పద్ధతిలో లాక్కున్నారు.




అరెస్ట్ వివరాలు తెలుపుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

**డొంక కదిలిందిలా:**

హనీ గ్యాంగ్ వర్గపోరు, అభిప్రాయ బేధాలు పొడజూపాయి. దీంతో రెండు గ్రూప్ లుగా విడిపోయారు. ఆధిపత్యపోరుతో ఫోటోలు, వీడియోలు, ఆడియో సంభాషణలు లీకయ్యాయి. తీగ లాగితే డొంక కదిలినట్లు విస్తు పోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధితులు జిల్లా ఎస్పీకి మొర పెట్టుకోవడంతో ఇప్పటికి 20 మంది బాధితులు సాహసించి స్టేషన్ మెతుకులు ఎక్కారు ఎస్పీ ఈ కేసుపై సీరియస్ గా పరిగణిస్తూ రహస్య విచారణకు ఆదేశించారు. ఐపీఎస్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది. కంచే చేను మేస్తే: క్రమశిక్షణకు మారు పేరైన పోలీస్ శాఖ కీలకమైనది. ప్రజలను రక్షించే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం సర్వ సభ్య సమాజానికి తలవొంపులు తెస్తోంది. అసాంఘిక కార్య కలాపాల్లో కీలకంగా మారి పోలీస్ శాఖకే మాయని మచ్చగా తయారయ్యారు. గ్యాంగ్ తో చేతులు కలిపి బాధితుల జీవితాలతో ఆటలాడుకోవడం సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఆడియో మాటలు బయటికి పొక్కడంతో తమ పేర్లు వెల్లడించవద్దని బాధితులతో మొరపెట్టుకోవడం పరువు కాస్తా బజారున పడింది.

**వీఆర్ కు ఆ ఇద్దరు సీఐ లు:**

గ్యాంగ్ తో సంబంధాలు కలిగి ఉన్నారనే ఆరోపణల కారణంగా రాప్తాడు సీ ఐ శ్రీ హర్ష, బాధితుల ఫిర్యాదులపై స్పందించలేదనే కారణాలపై 3 టౌన్ సీఐ రాజేంద్రనాథ్ లను వేకెన్సీ రిజర్వ్‌డ్ కు పంపుతూ డీఐజీ షిమోషీ ఉత్తర్వులిచ్చారు. మరో 10 మంది పోలీసులపై విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఐదుగురు అరెస్ట్: ఐదుగురు ముఠా సభ్యులను బాధితుడు ఉదయ్ కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు కేసు నమోదు చేసి మేరకు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పి శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. వారి నుండి రూ. 13 లక్షలు, రెండు కత్తులు, ప్రామిసరీ నోట్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురితో కూడిన గ్యాంగ్ ను త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఇంకా ఈ వ్యవహారంలో ఎంత మంది బాధితులున్నారో నేరుగా తనకు సంప్రదించలన్నారు.

# అనంతపురం నగరంలో సిబిఐ అరెస్టులు

**మారుతినగర్ లో శ్రీనివాసులు, సుమతి దంపతులను అదుపులోకి?**

**అనంతపురం, ఏప్రిల్ 23, (ప్రభాతవార్త బ్యూరో)**

ఆర్థిక నేరాల కేసులో అనంతపురం నగరంలోని మారుతి నగర్ లో శ్రీనివాసులు, సుమతి దంపతులను సిబిఐ అధికారులు గురువారం అరెస్ట్ చేసినట్లు సమాచారం.

సిగ్మా టెక్సెల్స్ అను సంస్థ కి సంబంధించి నిధుల వ్యవహారంలో సిబిఐ ఏసు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.. ఆ సంస్థకు సంబంధించి ఆర్థిక నేరాల కేసులో సిబిఐ అధికారులు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# నేడు భగవాన్ సత్యసాయి ఆరాధన మహోత్సవం

**వేలాదిగా తరలిరానున్న సత్యసాయి భక్తులు**



**పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

ప్రపంచానికి సేవా మార్గం చూపి, వైద్య విద్య నందించిన భగవాన్ సత్యసాయి బాబా ఆరాధన మహోత్సవాన్ని మేనేజింగ్ ట్రస్ట్ ఆర్ జె రత్నాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సాయి కులం సభ మండపంలో ఎనిమిది గంటలకు ఈ వేడుకలు ప్రారంభం కానున్నాయి. అనంతరం సాయి పంచరత్న కృతి అను సంగీత కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు నాగానంద్ జాతీయ అధ్యక్షుడు నిమిష్పాండే ఆధ్యాత్మిక ప్రసంగాన్ని కొనసాగిస్తారు. తిరిగి సాయంత్రం ఆధ్యాత్మిక సంగీత కచేరీ కార్యక్రమాన్ని కిరణ్ మరియు నివి బృందం నిర్వహించను. అనంతరం సత్యసాయి భజనలు మంగళహారతి తో నేటి వేడుకలు నేటి వేడుకలు ముగియనున్నాయి. వేలాదిమందికి నారాయణ సే వసత్య సాయి బాబా ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని పుట్టపర్తి లోని హెల్ప్ యూస్ స్టేడియం సుందరంగా ముస్తాబయింది. పలు జిల్లాల నుంచి విచ్చేయనున్న వేలాది మంది భక్తులకు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు స్వామి వారి దివ్య ప్రసాదమైన లడ్డు, పులిహోర తోపాటు స్త్రీలకు చీరలను, పురుషులకు దోతిలను అందించనున్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్‌పై విమర్శలు

**బళ్లారి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త :**

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదింప జేయడంలో విఫలమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు మాజీ మంత్రి బి. శ్రీరాములు. మహిళల ప్రయోజనాలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేక వైఖరిని ప్రదర్శించిందని ఆయన ఆరోపించారు.నగరంలోని సిరుగుప్ప రోడ్డులోని అవమ్మబాయి ప్రాంతంలో ఉన్న తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్‌తో పాటు కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా మద్దతు ఇవ్వలేదని పేర్కొన్నారు.వంశపారంపర్య రాజకీయాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలు దేశాన్ని అవమానించే విధంగా ఉన్నాయని శ్రీరాములు అన్నారు.జాతీయ స్థాయి నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్. యడియూరప్పను గౌరవిస్తూ మే 9న చిత్రదుర్గలో భారీ సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరుకానున్నారని,లక్షలాది మంది పాల్గొనే అవకాశముందని పేర్కొన్నారు.నగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై స్పందిస్తూ, ఆక్రమిత భూములను ఖాళీ చేయడంలో తాను వ్యతిరేకం కాదని,అయితే అక్కడ చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు ప్రత్యామ్నాయ వసతి కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్లచారువు ప్రాంతంలో జరిగిన భూవిభజనలపై కూడా దర్యాప్తు జరిపించాలని సూచించారు.ఈ సందర్భంగా భగీరథ జయంతిని పురస్కరించుకుని తన కార్యాలయంలో భగీరథుని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ నాయకుడు శ్రీనివాస్ మోత్కర్,సభ్యులు కె.హనుమంతప్ప, హనుమంత గుడిగంటి,పార్టీ నాయకులు ఎస్.గురులింగ గౌడ,వేమన్న, ఉజ్వల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

# రాష్ట్ర రాజకీయాల్లో మార్పు

**- మాజీ మంత్రి కె.ఎస్. ఈశ్వరప్ప**

**బళ్లారి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న కె.ఎస్. ఈశ్వరప్ప

ఒకవైపు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మద్దతుదారులు,మరోవైపు ఉప ముఖ్యమంత్రి,ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు,ఉప ముఖ్యమంత్రిలు మిత్రపక్షాలుగా వరుస సమావేశాలు నిర్వహిస్తుండగా,మరోవైపు ఉప ముఖ్యమంత్రి డీకే ముఖ్యమంత్రి పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తూ కేంద్ర నాయకులపై ఒత్తిడి తెస్తున్నారు.ఇదంతా గమనించిన మాజీ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప,రాబోయే మూడు నాలుగు నెలల్లో రాష్ట్ర రాజకీయాల్లో చాలా మార్పులు రానున్నాయని అన్నారు.ఒక వ్యక్తిగత కార్యక్రమం కోసం బళ్లారికి వచ్చిన ఆయన,నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ, దావణగెరె ఉప ఎన్నికలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు కాంగ్రెస్‌కు చెందిన పలువురు ముస్లిం నాయకులను పార్టీ నుంచి బహిష్కరించారని అన్నారు. దీనిపై ముస్లిం గురువులు హెచ్చరించారు.ఏ పార్టీ నాయకుడు కూడా దీనిని ఖండించలేదు.యూపీతో సహా పలు రాష్ట్రాల్లో ముస్లింలు ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చారు. ఇటీవల జరిగిన రాష్ట్ర ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పతనానికి దారితీస్తాయని ఆయన అన్నారు.మల్లికార్జున్ ఖర్గే ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయి. ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి, అని చెబుతూనే, మహిళా రిజర్వేషన్ల అమలును కాంగ్రెస్ వ్యతిరేకించడం మహిళలను అవమానించడమేనని ఆయన అన్నారు.

02ATP27_02ATP27.qxd 23-04-2026 PM 10:27 Page 1



## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 30 నుండి వేడుకలు ప్రారంభం

### ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఆలయ కమిటీ ఆహ్వానం

కళ్యాణదుర్గం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణం కోటలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవ వేడుకలు ఈ నెల 30, మే 01, 02 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ వేడుకలకు రావాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు ఆహ్వానం అందజేశారు.

## విద్యార్థులు క్రీడలలో పట్టుదలతో ముందుకు సాగాలి

### రాష్ట్రస్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు డివైఈవో లక్ష్మన్న

బెలుగుప్ప, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులు క్రీడలలో పట్టుదల ఉంటే జాతీయ స్థాయిలో కూడా నైపుణ్యత సాధిస్తారని డివైఈవో లక్ష్మన్న పేర్కొన్నారు మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న అండర్ 17 బేస్బాల్ భరత్ అండర్ 19 బేస్బాల్ హరి స్వాతిక్ అండర్ 14 బేస్బాల్ లో పాల్గొన్న క్రీడాకారులకు గురువారం డివైఈవో లక్ష్మన్న విశ్రాంతి డివైఈవో మల్లారెడ్డి ఎంఈఓ లు గోవిందరాజులు హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ స్కూల్ కమిటీ చైర్మన్ రుద్రయ్య వారి మీదుగా రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు ను అదేవిధంగా ఐదు రోజుల నుండి6 తరగతి విద్యార్థులు9 తరగతి విద్యార్థులు వరకు 8 జట్లు పాఠశాల తరగతుల మధ్య జరిగిన ఇంటరామురల్స్ వాలీబాల్ బాలుర టోర్నమెంట్ నందు ప్రథమ స్థానం సాధించిన తొమ్మిదవ తరగతి జట్టుకు ద్వితీయ స్థానం సాధించిన ఏడవ తరగతి జట్టుకు ఆరవ తరగతి జట్టుకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా డివైఈవో లక్ష్మన్న మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో విద్యార్థ క్రీడలలో శిక్షణ పొంది జాతీయ రాష్ట్రస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు వేసవి సెలవులను ఉపయోగించుకొని క్రీడాకారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్ గోవింద్ రెడ్డి రమేష్ నాయక్ సరిత రామ్మూర్తి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దు :ఎస్ఐ నాగమధు.

కనేకల్లు ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్సై నాగ మధు

ఈ మధ్యకాలంలో యువత పెద్దలకు వారి తల్లిదండ్రులకు తెలియ కుండా ఆన్లైన్ బెట్టింగులు ఆడుతున్నారు అని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలని, వాటివల్ల జీవితాలు నాశనం చేసుకోకూడదని కణేకల్ ఎస్సై నాగ మధు ప్రజలకు సూచించారు. బెట్టింగ్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రికెట్ మ్యాచ్ల సమయంలో ఆన్లైన్, ఆఫ్లైన్ బెట్టింగ్లు పెరుగుతున్నాయని, ముఖ్యంగా యువత వీటి బారిన పడుతున్నారని తెలిపారు. బెట్టింగ్ చట్టవిరుద్ధమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొంటే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బెట్టింగ్ను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.అలాగే, తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్లైన్ కార్యకలాపాలపై పర్యవేక్షణ ఉంచాలని, యువత తప్పుదోవ పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అక్రమ సంపాదన ఆశతో మీ జీవితాలను పణంగా పెట్టొద్దని, శ్రమతో సంపాదించినదే స్థిరమైనదని ఎస్సై నాగ మధు పేర్కొన్నారు.ప్రజలు చట్టాన్ని గౌరవించి, సమాజంలో శాంతి భద్రతలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య కుల దేవత వాసవీ జయంతి వేడుకలు

బెలుగుప్ప, ఏప్రిల్ 23 ప్రభాతవార్త





వైశాఖ శుద్ధ సప్తమి రోజున ఆర్యవైశ్య కులదేవత అయిన వాసవిమాత జయంతి వేడుకలను బెలుగుప్ప ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలై తరువాత 108 లీటర్ల పాలతో అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు. తదుపరి సాంప్రదాయబద్ధంగా వస్తున్న ఆచారం ప్రకారం బెలుగుప్ప లక్ష్మీ బజార్ నందు గల లక్ష్మీనారాయణ స్వామివారి ఇంటి నుండి హంస, ప్రత్యూషలు అమ్మవారి కలశాలను ఎత్తుకొని భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో స్థానిక నగరేశ్వర స్వామి దేవస్థానంలో కొలువైయున్న ఆర్యవైశ్య కులదేవత వాసవి దేవి సన్నిధి వరకు తీసుకువెళ్లడం జరిగింది అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వెండి రథంలో మేళ తాళాలు, షేరి డ్రమ్స్ నడుమ వాసవి దేవి వెండిరథాన్ని బెలుగుప్ప మండల కేంద్రంలోని పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు అందరూ పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

### - జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పాఠశాలలకు నేటి నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. 2025-26 విద్యా సంవత్సరానికి గురువారం పాఠశాలలు చివరిరోజు పనిచేశాయి. వేసవి సెలవులు జూన్ 11వ తేది వరకు కొనసాగనుండగా 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. చివరి పనిదినమైన గురువారం పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషంగా గడిపారు. వసతి గృహాల విద్యార్థులు ట్రంకు పెట్టెలతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామాలకు పయణమవ్వగా బస్టాండ్ ప్రాంతం కిటకిటలాడింది. శుక్రవారం నుండి సెలవులు ప్రారంభం కానుండటంతో విద్యార్థులు జాలీగా గడపడానికిగాను బంధువుల ఇళ్లకు, విహార యాత్రలకు వెళ్లడానికి సిద్ధమయ్యారు. కాగా ఒకవైపు వేసవి సెలవులు ప్రారంభంకాగా కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు, ప్రత్యేక ట్యూషన్ల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతుండటం విశేషం.

## రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటండి

### జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అనిల్

### జిల్లా ఫుట్ బాల్ జట్లు ఎంపిక



ప్రసంగిస్తున్న అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనిల్

హిందూపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా ఫుట్బాల్ బాలబాలికల జట్ల ఎంపిక గురువారం హిందూపురంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో నిర్వహించారు. ముఖ్య



ఎంపికైన క్రీడాకారులు

అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్, జిల్లా ఫుట్ అసోసియేషన్ అధ్యక్షులు జె.వి.అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు ప్రసిద్ధి చెందిన హిందూపురం ఖ్యాతిని మరింత పెంచేలా పోటీల్లో రాణించాలని క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. అనంతపురంలో జరగనున్న రాష్ట్రస్థాయి టోర్నీలో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. అండర్ 15 అండర్ 21 బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రీడాసాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఫుట్బాల్ ఎంపికలు జరిగాయి. శ్రీ సత్య సాయి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ అండర్ 15 బాలబాలికల జట్లు, అండర్ 21 పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కోచ్ లు శబరిగిరి, జూనియర్ అసిస్టెంట్ కుమార్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఇర్షాద్ అలీ, సెక్రటరీ మహమ్మద్ సలీం, పీడీలు మొరార్జీ యాదవ్, లోకనాథ్, కదిరప్ప, సీనియర్ క్రీడాకారులు ఆజాద్, చంద్రశేఖర్, చైతన్య, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి జట్లు ఎంపికకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపిక అయిన జట్లు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు అనంతపురం ఆర్డీటీ క్రీడా మైదానం నందు నిర్వహించు, రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొన నున్నాయి.

## తీటకల్లు గ్రామంలో వివాహ వేడుకలకు హాజరైన కన్వీనర్

బ్రహ్మసముద్ర ఏప్రిల్ 23 ప్రభాతవార్త



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తీటకల్లు గ్రామ మునందు గ్రామస్తుల కోరిక మేరకు వన్నూర్ స్వామి వెడ్స్ శైలజ ల వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వ దించిన కన్వీనర్ పాల బండ్ల శ్రీ రాములు ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంకా నేత పక్కా సాయం... మైనార్టీలపై పెయ్యాల ఫ్యామిలీ ఔదార్యం

### - బూదిలి జామియా మసీదు నిర్మాణానికి పెయ్యాల శివారెడ్డి రూ.60 వేల విరాళం

గోరంట్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మైనార్టీలకు విరాళం అందజేస్తున్న దాత శివారెడ్డి

గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో నిర్మాణంలో ఉన్న జామియా మసీదు నిర్మాణం కోసం నార్పిం పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు, మాజీ సర్పంచు పెయ్యాల శివారెడ్డి తన వంతు సహాయంగా 60 వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా తన తండ్రి రామలింగారెడ్డితో కలిసి మసీదు కమిటీ సభ్యులకు విరాళాన్ని అందించారు. గ్రామంలో ముస్లిం సోదరుల ప్రార్థనల కోసం నిర్మాణంలో ఉన్న జామియా మసీదు పనులు త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ, సమాజ సేవలో భాగంగా ఈ విరాళాన్ని అందజేసినట్లు పెయ్యాల శివారెడ్డి తెలిపారు. మత భేదాలు లేకుండా గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. మసీదు నిర్మాణానికి సహకారం అందించినందుకు బూదిలి జామియా మసీదు కమిటీ సభ్యులు పెయ్యాల శివారెడ్డి, రామలింగారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మసీదు నిర్మాణానికి అందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ కార్యాలయంలో భగీరథ జయంతి వేడుకలు

### ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య హాజరు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ డాక్టర్ తలారి రంగయ్య

కళ్యాణదుర్గం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం డాక్టర్ తలారి రంగయ్య మాట్లాడుతూ, గంగా నదిని భూమికి తీసుకువచ్చి ప్రపంచానికి జలప్రదాతగా నిలిచిన మహనీయుడు భగీరథ మహర్షి అని కొనియాడారు. అసాధ్యాన్ని సైతం పట్టుదలతో సాధ్యంగా మార్చవచ్చని ఆయన జీవితం తెలియజేస్తుందని పేర్కొన్నారు. భగీరథ మహర్షి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్, శెట్టూరు, బ్రహ్మసముద్రం కన్వీనర్లు గోళ్ల సూరి, ఎంఎస్ హనుమంతరాయుడు, పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రామాంజినేయులు యాదవ్, మునిసిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాతలింగ, ఎంపిటీసీ భాస్కర్, మల్లి, ముచ్చర్లపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు కూటమి ప్రభుత్వం మొండి చేయి

### రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి

హిందూపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త



షేక్ బాషా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 2005 మంది హజ్ యాత్రకు హాజీలు సెలెక్ట్ అయితే దానిలో 335 మంది కి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాషా విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల సవతి ప్రేమ చూపుతోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో వారిని 18, 19 తేదీల్లో హజ్ యాత్రకు పంపించి వారి లగేజ్ ని మాత్రం విజయవాడ విమానాశ్రయంలోనే వదిలేసినారని అన్నారు. ఇప్పటివరకు 23వ తారీకు వరకు కూడా వారికి మందులు, సౌకర్యాలు గాని బట్టలు వాళ్ళ లగేజ్ లోనే ఉండడం.. దేశం కానీ దేశంలో వాళ్లు తీవ్రమైన ఇబ్బంది పడడం ఇప్పటికీ జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయత్నాలు చేస్తున్నారని చెబుతున్నారే కాని వారికి ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యమే అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 2,005 మంది హాజీలు ఎంతో ముఖ్యమైన హజ్ యాత్రకు వెళ్తే వారికి కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఒక్క హాజీ కి లక్ష రూపాయలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చిందని విమర్శించారు. కేవలం విజయవాడ నుంచి వెళ్లే వారికే లక్ష రూపాయలు వర్తిస్తుంది అని చెప్పడం, అలాగే రాయలసీమ జిల్లాల నుంచి మెజార్టీ స్థానంలో ముస్లిం మైనార్టీలు ఉండడం, రాయలసీమ జిల్లాల నుంచి కేవలం ఐదు నుంచి 6 మంది మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు విడుదల చేశారన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం నుంచి ఎన్నికల హామీలో భాగంగా ఒక్కరిని కూడా ఈ లక్ష రూపాయలు వర్తింప చేసే విధంగా పంపకపోవడం ఇది బాలకృష్ణ చేతగాని తనమేనని ఆరోపించారు.

## రాంపురంలో పీఎండిఎస్ ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయం పద్ధతులు తెలుపుతున్న ఏవో చందన

మండల పరిధి లోని రాంపురంలో వ్యవసాయ,ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం మండల వ్యవసాయ అధికారిణి కె సి చందన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఓ చందన మాట్లాడుతూ... ఈ సంవత్సరము ఎల్నినో ప్రభావం వలన తక్కువ వర్షపాతం నమోదు అవుతుంది అనే ఉద్దేశంతో అతి తక్కువ వర్షపాతం లో కూడా పిఎండిఎస్ అనే విధానంలో మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు.జిల్లా యన్.ఎఫ్.ఎ సాకప్ప పిఎండిఎఫ్ విధానం గురించి వివరిస్తూ పొడి నేలలోనే 15 నుండి 20రకాల వివిధవిత్తనాలు వేసుకొని ఆపైన కొద్దో గొప్పోవర్షపాతం నమోదైనప్పుడు పొడినేలలో వేసుకున్నటువంటి విత్తనాలు వెంటనే మొలకెత్తి రైతులకు ప్రతినెల రాబడి ఉండేటట్లుగా పిఎండిఎస్ విధానంలో వేసిన పంటల నుండి ఆర్థిక లాభము కలుగుతుందన్నారు.ఈ పద్ధతిలో ఎటువంటి రసాయన,పురుగు మందులు అవసరములేదు. కేవలముఘన, ద్రవ, జీవామృతములతో ప్రకృతి వ్యవసాయం చేసుకున్నట్లయితే ఎటువంటి చీడపీడలు కూడా ఆశించకుండా, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు.ఈ విధానంలో ప్రతి చదరపు మీటరుకు రెండు అడుగుల పాదు ఏర్పాటు చేసి,ఆ పాదుకి తూర్పు, పడమర, ఉత్తర, దక్షిణ దిక్కులలో నాలుగు మూలలైన ఈశాన్య, వాయువ్య, ఆగ్నేయ, నైరుతి మూలలో నాలుగు రకాలైనటువంటి విత్తనాలు వేసుకొని పాదు మధ్యలో మిగతా విత్తనాలు వేసుకున్నట్లయితే సుమారుగా ఒక పాదులో 15 నుండి 20 రకాల విత్తనాలు వేసుకోవచ్చు అని రైతులకు తెలియజేశారు.వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎటువంటి చీడపీడలు లేకుండా, ఎటువంటి ఎరువుల యాజమాన్యం లేకుండా తక్కువ నీటితోనే ఈ పంటను సాగు చేసుకోవచ్చు అని తెలిపారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ను మీ మొబైల్ ఫోన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లయితే,మీరు సాగుచేసిన పంట విస్తీర్ణం, పంట వివరాలు, ఈ పంట నమోదు చేసినటువంటి వివరాలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వ్యవసాయ శాఖ అమలు చేయు అన్ని రకాల స్కీములు మరియు సబ్సిడీల గురించి కూడా మీ యొక్క మొబైల్ లోనే తెలుసుకోవచ్చును. కావున ప్రతి గ్రామంలోనూ మొబైల్స్ ఉన్న రైతులందరూ విధిగా ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ యం. అశోక్ కుమార్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,రైతు సోదరులు పాల్గొన్నారు.

## తాగునీటి కలుషితాన్ని గుర్తించేందుకు అధికారుల బృందం పర్యటన

### - 3 నెలలుగా ఇబ్బందులు పడుతున్నామన్న 11వ వార్డు ప్రజలు

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



11వ వార్డులో మురుగునీట కాలువను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ, ఏఈ తదితరులు

ఉరవకొండ పట్టణం లో 11వ వార్డులో గురువారం అధికారుల బృందం పర్యటించింది. కాలనీలో కుళాయిలకు దుర్వాసనతో కూడిన నురగ నీరు సరఫరా అవుతుండటంతో వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులపై గురువారం 'వార్త'లో "షరా మామూలే..కుళాయిలకు దుర్వా సనతో కూడిన నురుగ నీరు..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో అధికారులు స్పందిం చారు. ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్, ఏఈఈ ఐజయ్య, మేజర్ పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ, ఆర్డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ దాక్షాయణి బృందం కాలనీలో విస్తృతంగా పర్యటించి ఇంటింటికి వెళ్లి తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. నీరు కలుషితమవ్వడానికి అవకాశంఉన్న పలుప్రదేశాల్లోని మురుగు నీటి కాలువలు, పైప్లైన్లను పరిశీలించారు. వార్డులోకుళాయిలకు 3 నెలల కుపైగా దుర్వాసనతో కూడిన నురుగ నీరు సరఫరా అవుతోందని ప్రజలు అధికారులకు వివరించారు. సమస్య మీదృష్టికి తెచ్చినపుడో పత్రికల్లో వార్తలు వచ్చినపుడో వార్డులో పర్యటించడం వెళ్లిపోవడంతప్ప సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదనివెంటనే తగినచర్యలు తీసుకోవాలని ప్రజ లు కోరారు. ఈకార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ హెల్పర్కుళ్లాయప్ప, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### ఎంఈఓ కృష్ణమోహన్, వెంకటేష్



విద్యార్థినిలకు షీల్డ్ అందజేస్తున్న ఎంఈఓ లు కృష్ణమోహన్, వెంకటేష్

తాడిమర్రి ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)



ద్వితీయ సంవత్సర ఫలితాలలో టాపర్ కి ప్రోత్సాహం అందిస్తున్న ప్రిన్సిపల్ వాణిశ్రీ

విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లోనూ మంచి ప్రతిభ కనబరిచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఎంఈఓలు కృష్ణమోహన్, వెంకటేష్, వరియు కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ వాణిశ్రీ విద్యార్థినిలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినిలకు వారం రోజులపాటు క్రీడా వారోత్స వాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, షార్ట్ పుట్, తదితర పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయించారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు గురువారం ఎంఈఓ లు కృష్ణమోహన్, వెంకటేష్ చేతుల మీదుగా ఫీల్డ్తోపాటు క్రీడల్లోపాల్గొన్న సర్టిఫికెట్లు ప్రధా నంచేశారు. అలాగే ఇంటర్ మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి బైపీసీ గ్రూప్ ఫలితాలలో కళాశాల టాపర్లు గా నిలిచిన బి.శ్రావ్య, దాసరి దుర్గేశ్వరి లను ఫీల్డ్ తోపాటు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో టాపర్ గా నిలిచిన తీ.శ్రావ్యకుప్రిన్సి పాల్ వాణిశ్రీ చేతుల మీదుగా1000/రూపాయలు నగదు బహుమతి అందించి ప్రోత్స హించారు.అలాగే చదువుతో పాటు క్రీడల్లో విశేషంగా రాణించిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మంచి ఫలితాలు సాధించి కేజీబీవీ కి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఉరవకొండతో సత్యసాయికు విడదీయరాని బంధం..!!

### - సత్యనారాయణరాజు సత్యసాయిగా అవతార ప్రకటన చేసింది ఇక్కడే - నేడు సత్యసాయిబాబా వర్ధంతి సందర్భంగా 'వార్త' ప్రత్యేక కథనం









బాబా ధ్యానం చేసిన రాతిగుండుపై బాలసాయి విగ్రహానికి పూజలందించిన దృశ్యం, ధ్యాన మందిరంలోని సత్యసాయి, షిర్డిసాయి చిత్రపటాలు, బాబా నివసించిన ఇల్లు శిథిలమైపోగా మళ్లీ పునఃనిర్మించిన దృశ్యం, ఎస్.కె.ఉన్నత పాఠశాలలోని బాబా చదువుకున్న ప్రదేశంలో చిత్రపటముంచి పూజలు జరుపుతున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రపంచ దేశాలకు ప్రేమ తత్వాలను చాటుతూ, కలియుగ దైవంగా కొలువబడిన భగవాన్ సత్యసాయిబాబాకు ఉరవకొండతో విడదీయరాని బంధంఉంది. సత్యనారాయణరాజుగా తల్లిదండ్రులు పెట్టిన పేరుతో పిలువబడిన ఆయన తన 14వయేట భవబంధాలనువీడి తనను సత్యసాయి అవతారంగా ప్రకటించుకున్నది ఉరవకొండలోనే. బాబా 'వర్ధంతి' సందర్భంగా 'వార్త' పాఠకులకోసం ప్రత్యేక కథనం. 1926 నవంబర్ 23న పుట్టపర్తిలో వెంకమరాజు, ఈశ్వరాంబ దంపతులకు జన్మించిన సత్యనారాయణరాజు తన విద్యాభ్యాసం ఉరవకొండలోనే సాగించారు. స్థానిక కరిబసవస్వామి బోర్డు ఉన్నతపాఠశాలలో పండితుడిగా పనిచేస్తున్న సోదరుడు శేషమరాజు వద్ద వుండి స్థానిక పాఠశాలలో విద్యాభ్యాసం సాగించారు. ఆసమయంలోనే మౌనంగా వుండటం, తనకు ఇష్టమైనప్పుడు పాఠశాలకు సమీపంలోని అబ్కారి ఇన్స్పెక్టర్ బంగళా ఆవరణంలోని పెద్ద రాతి గుండుపై కూర్చునేవారని సమాచారం. 8వ తరగతిచదువుతూ 1940అక్టోబర్20న పాఠశాలకు వెళ్లిన ఆయన తిరిగి వస్తూ ఇంటి వద్దకు రాగానే తనచేతిలోని పుస్తకాలసంచిని ఇంటిలోపలికి విసిరేసి "మాయ వీడినది, నేను సత్యనారాయణుడను కాను, నేను నా కర్తవ్యాన్ని నిర్వహించాల్సి వుంది, నన్ను నా భక్తులు పిలుస్తున్నారు, నేను వెళ్తున్నానంటూ" వెళ్లి అబ్కారి ఇన్స్పెక్టర్ బంగళా ఆవరణలోని రాతిగుండుపై కూర్చుండిపోయారు. 14 సంవత్సరాల బాలుడు ఈవిధంగా మాట్లాడటం విని శేషమరాజు భార్య ఆశ్చర్యం చెంది వారించే యత్నించారు. అయితే ఆయన ఎంతవారించినా వినకుండా వెళ్లి రాతిగుండుపై ధ్యానంలో మునిగిపోయారు. భవబంధాలు వీడి తన భక్తుల కోసం నిర్వహించాల్సిన కర్తవ్యం కోసం వెళ్తున్నానని వెళ్లిన ఆయన విషయం ఉరవకొండ ప్రజలకు తెలిసి భక్తులు మెల్లమెల్లగా ఆయన కూర్చున్న స్థానం వద్దకు చేరుకోసాగారు. భక్తులకు మానవజాతిని అసత్యం వైపు నుండి సత్యంవైపుకు, చీకటి నుండి వెలుగువైపుకు నడిపించే గురుచరణములను పూజించి దుర్భరమైన సంసార సాగరాన్ని దాటడానికి ప్రయత్నించడని ప్రభోదిస్తూ తొలిసారిగా "మానస భజరే గురు చరణం" అన్న భజన గీతాన్ని భక్తులతో ఆలపింపజేశారు. సత్యనారాయణ రాజు అవతార ప్రకటన విషయాన్ని శేషమరాజు ద్వారా తెలుసుకున్న తల్లిదండ్రులు ఉరవకొండకు చేరుకుని బాబాను అతికష్టం మీద ఒప్పించి జన్మస్థలమైన పుట్టపర్తికి తీసుకెళ్లారు. ఆయన అక్కడ నుండి ప్రేమతత్వాన్ని చాటి దేశవిదేశాల్లో సైతం కోట్లాది మంది భక్తులను సంపాదించుకున్నారు. బాబా ధ్యానం చేసిన రాతి గుండకు ఉరవకొండలో ఆలయాన్ని నిర్మించి అందులో బాలసాయి విగ్రహాన్ని ప్రతిష్టించి, భజన మందిరాన్ని నిర్మించి భక్తులు నాటి నుండి నేటి వరకు కూడా పూజలు నిర్వహిస్తున్నారు. అయితే బాబా అంతర్యాణం అయేంతవరకు ఒక్కసారి కూడా ఉరవకొండకు రాలేదని తెలుస్తుండగా గత 2006, జనవరి 1వ తేదిన స్థానిక బాబా ధ్యానమందిరంలో శ్రీవారి పాదపీఠంపై సత్యసాయి పాదముద్రికలు కనబడటంతో భక్తులు ఆ వింతను చూసి అబ్బురపోయి మంత్రముగ్ధులయ్యారు. బాబా జీవించిన ఉన్న సమయంలో ఇక్కడికి రాలేకపోయి ఉంటేనేం ఆయన చల్లనిచూపు ఈ ప్రాంతంపై వుందని నమ్ముతున్నారు. ఆదృశ్యాన్ని ఫోటోగా బంధించి ప్రతినిత్యం పూజలు జరుపుతున్నారు.

# ఘనంగా భగీరథ జయంతి వేడుకలు



భారీకేక్‌ను కట్ చేస్తున్న నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సగర యువసేన రాష్ట్ర అధ్యక్షులు సగర పవన్ కుమార్ ఆధ్వర్యంలో భగీరథ జయంతి సందర్భంగా టవర్ క్లాక్ దగ్గర నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటల శ్రీకాంత్, విశ్వకర్మ డైరెక్టర్ రంగాచారి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్, మాజీ గ్రంథాలు గౌస్ మొహిద్దిన్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాజ్ సూఫీ, రాప్తాడు టిడిపి నాయకులు అందగల శ్రీనివాసులు టవర్ క్లాక్ వద్ద ఎంపీ గారి చేతుల మీదికి కేక్ కటింగ్ చేసి భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు. సప్తగిరి సర్కిల్ శ్రీకంఠం సర్కిల్ భగీంథ సర్కిల్ వద్దకు అంగరంగ వైభవంగా డీజే పాటలతో ఉత్సాహంతో కేరింతలు వేస్తూ నిర్వహిం చారు. భగీరథ సర్కిల్లో ఉన్నటువంటి మహర్షి భగీరథ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం పెద్దలు అధ్యక్షులు నాగముని కళ్యాణ మండపం అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు క్రిష్టప్ప, బాల గోవిందు, గడ్డం మహేష్, బ్రిక్స్ వెంకటేష్ సగర యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సుకుమార్ రవిచంద్ర జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి తరుణ్, కార్యదర్శులు శీన, వినోద్, శ్రీకాంత్, హరి, ఉప్పరపల్లి గ్రామం ప్రసన్నాయపల్లి గ్రామం రాజీవ్ కాలనీ పాములరాయ్ సింగనమల పామిడి తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున సగర యువత, పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యోగ పోటీలకు వేసవి సెలవులలో శిక్షణ

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త బ్యూరో

విద్యార్థులు వేసవి సెలవులు వినియోగించుకునే విధంగా యోగాసన భారత్ అనే భారత ప్రభుత్వ క్రీడాల శాఖచే గుర్తింపు పొందిన, స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్రపదేశ్‌చే ఆఫీలియేట్ కాబడిన యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ అనంతపూర్ వారి ఆధ్వర్యంలో యోగసన అనే క్రీడకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజుల సమక్షంలో జరుగునని అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.రాజా శేఖర రెడ్డి, ఈఎన్ మారుతీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులు 25న ఉదయము 7.30గం టలకు షిర్డీ నగర్‌లోని యోగ భవన్‌లో రిజిస్ట్రేషన్ పట్టణములో నాలుగు శిబిరములు ప్రారంభిపబడును.

ఈ కార క్రమం యోగసన పోటీలలో శిక్షణ పొందినవారు జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలలో పాల్గొన వచ్చునన్నారు. పోటీలలో నెగ్గినవారికి స్పోర్ట్స్ కోటాలో ఉన్నత చదు వులకు, ఉద్యోగలలో రిజర్వేషన్ రూల్స్ ప్రకారము వర్తిం చునన్నారు. ఆసక్తి వున్నా వారు వివరములకు 9963 028694 వి.దివాకర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రజారోగ్యాల పరిరక్షణకు పరిశుభ్రతను పెంపొందించండి - డిపిఓ నాగరాజునాయుడు



ఇంటింటి చెత్త సేకరణను పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజునాయుడు.



ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓతో చర్చిస్తున్న డిపిఓ నాగరాజునాయుడు.

పామిడి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రజారోగ్యాల పరరిక్షణకు పరిశుభ్రతను పెంపొందించా ల్సిన అవసరం ఎంతైనావు ందని డిపిఒ నాగరాజునాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని వడ్డేవీ ధిలో గురువారం పర్యట ించిన డిపిఒ నాగరాజు నాయుడు ఇంటింటి చెత్త సేకరణను పరిశీలి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రోగ్యాల పరిరక్షణకు అత్యంత ప్రాధా న్యతను ఇస్తున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థ ద్వార ఇంటింటి చెత్త సేకరణకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. తడిచెత్త పొడిచెత్తను వేరుగా చేస్తూ వర్మీకాంపోస్ట్ తయారీ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న క్రమంలో ఇంటింటి చెంత సేకరణ కార్యక్రమాన్ని పకడ్బంధీగా చేపట్టాలని నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతమైన జీవితాలను పొందవచ్చని అందువల్ల ప్రతిఒక్కరూ స్వచ్ఛ తకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాల న్నారు. ఆరోగ్యాం ద్రప్రదేశ్ లక్ష్యసాధనలో మనందరం బాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం మేజర్ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న డిపిఒ నాగరాజునాయుడు పన్నుల వసూళ్ళు, అభివృద్ధి ఇతరత్ర అంశాలపై ఎంపీడీఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమనా యుడుతో చర్చించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఖాజా మొయినుద్దీన్, శానిటరీ మేస్త్రీ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే



మాట్లాడుతున్న ఇంచార్జ్ డీఈఓ శ్రీనివాసరావు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవాన్తగరంలోని ఉపాధ్యాయ భవన్ లో గురువారం వరల్డ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోరంపల్లి నాగరాజు అధ్యక్షత వహించారు. ఇంచార్జ్ డీఈఒ శ్రీనివాసరావు, ఉప విద్యాధికారి లక్ష్మన్న, డిసిఈబి గంధం శ్రీనివా సులు హాజరయ్యారు. అధికారులు ఆంగ్ల భాష ప్రాముఖ్యత ను వివరించారు. భోధన సమర్థ్యలను మెరుగు పరచుకోవాలని సూచించారు. నూతన కార్యవర్గ సభ్యులు ను అభినందించారు. ఏపిలో అమలవుతున్న ఆంగ్లమాధ్యమ భోదనలో ఎదురవుతున్న సమస్య లను ఆదిగమించి తగిన నైపుణ్యాలు, మెలకువల ద్వారా మరింత మెరుగైన అభ్యసన ఫలితాలు సాధించడానికి ఆంగ్ల ఫోరమ్ దోహద పడుతోంది అని ఇన్చార్జి డీఈఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎ జిల్లా అధ్యక్షులు జయరామ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంగ్ల ఫోరమ్ పుల్లయ్య, టీచర్లు నాగేంద్ర, శివప్రసాద్, రంగస్వామి, సత్యప్రసాద్, కాంతిరాజు,సమియుల్లా, హరి, వివేక్, రామకృష్ణ, జయన్న,ఉషారాణి, శ్రీదేవి పాల్గొన్నారు

# చలో విజయవాడ..రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఉపాధ్యాయ విద్యా రంగంలో ఆర్థిక ఆర్థికేతర సమస్యల పరిష్కరానికి రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు ఫ్యాప్టో మలిదశ పోరాటంలో భాగంగా ఈ నెల 25వ తేదిన విజయవాడ ధర్నా చౌక్‌లో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం పిలుపునిచ్చారు. 12వ వేతన సవరణ కమిషన్‌ను నియమించి, 30 మధ్యంతర భృతిని ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 4 డి.ఏ బకాయిలు చెల్లించాలని, సి.పీ.ఎస్, జి.పి.ఎస్‌లను రద్దు పరచి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లను చేశారు. ఫ్యాప్టో శ్రేయాభిలాషులు, మద్దతిచ్చే సంఘాల భాద్యులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఫ్యాప్టో కో చైర్మన్లు ఓబలేసు, పెద్దన్న, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీజనరల్స్ కోటేశ్వరరావు, రమణారెడ్డి, నరేష్ కుమార్, కార్యదర్శులు వెంకట రత్నం, అక్కులన్న కోశాధికారి రెహ్నాన్, కార్యవర్గ సభ్యులు కోరారు.

# ఏపిఈసెట్‌కు 96.10శాతం హాజరు

## - సెంటర్‌ను పరిశీలించిన ఎపిఈసెట్ చైర్మన్ హెచ్.సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఏపి ఈ సెట్-2026 పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 96.10 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు సెట్ చైర్మన్ సుదర్శన్‌రావు, కన్వీనర్ దుర్గా ప్రసాద్‌లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను జెఎన్‌టియుఏ విసి, సెట్ చైర్మన్ అయిన సుదర్శన్‌రావు పరిశీలించి విద్యార్థుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపి ఈసెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33,751 మంది విద్యార్థులు రిజిస్ట్రార్ చేసుకోగా 32,434 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదే విధంగా తెలంగాణలో 997 మంది విద్యార్థులు రిజిస్ట్రార్ చేసుకోగా 953 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

# బలవంతపు బదిలీలు ఆపాలి

## - కేజీబీవీ సెక్రటరీ దేవానంద రెడ్డికి వినతి



కెజిబివి సెక్రెటరీ దేవానందరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

విజయవాడలో కేజీబీవీ బోధనా సిబ్బందిపై అమలు చేస్తు న్న బలవంతపు బదిలీలను తక్షణ మే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, కేజీబీవీ ఫోరం రాష్ట్ర జేఏసీ నాయకత్వం సెక్రట రీ దేవా నంద రెడ్డికి వినతిపత్రం సమర్పి ంచింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఏం.బాలకాశి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.విజయ్ మాట్లాడుతూ.. గౌరవ న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పుల ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాల్సి ఉండగా, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుండా బదిలీల పేరుతో సిబ్బం దిని ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన కెప్టెన్ షేకన్న

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం రోడ్డులోని రజాక్ ఫంక్షన్ హాల్‌లో మాజీ సైనికుడు గొల్ల రామన్న ద్వితీయ పుత్రుని వివాహ మహోత్సవ సందర్భంగా అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ డి.షేకన్న ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి కెప్టెన్ పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డి, మహబూబ్ పీర, హుస్సేన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాల్లోని ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకు నిర్వహించిన పరీక్ష ఫలితాలు 22 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు గమనించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు తదుపరి అడ్మిషన్ ప్రక్రియను సంబంధించిన వివరాలను సంబంధిత మోడల్ స్కూల్‌లలో పొందవచ్చునని తెలిపారు.

# మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో మాంటిస్సోరికి జాతీయ ర్యాంకులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగర్‌లో మాంటిసొట్సరి పాఠశాల విద్యార్థులు యుఐఎంఒ పరీక్షలలో జయకేతనం ఎగురవేశారు. యూనిఫైడ్ ఒలంపియాడ్ కౌన్సిల్ వారు దేశ వ్యాప్తంగా వేలాది విద్యార్థులకు నిర్వహించిన మ్యాథ్సఒలంపియాడ్ పరీక్షలలో మాంటిస్సోరి విద్యార్థులుజాతీయ స్థాయిలో 10, 15, 24, 47, 56, 71 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించి నేషనల్ అచీవర్స్‌గా గుర్తింపు పొందారు. 3వ తరగతి చిన్నారులు కె.జతిన్, ఎస్.రాదియా ఫాతిమా, జి.హన్విత్ 10వ ర్యాంకు, 15వ ర్యాంకు, 56వ ర్యాంకు సాధించగా, 8వ తరగతి విద్యార్థి వి.మాధురీ దీక్ష 24వ ర్యాకుం, 6వ తరగతి విద్యార్థులు కె.నేహసాయి, కె.నిహారిక, డి.ముజమ్మిల్, కె.ఘనశ్యామ్ స్వరూప్‌లు వరుసగా 47, 65, 65, 65 ర్యాంకులతో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు,నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఈ విజయం తమ పాఠశాల విద్యా ప్రమాణాలను తెలియజేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై తమ విద్యార్థులు మెరిసేలా విద్యా ప్రణాళికలను రూపందిస్తున్నామని తెలియజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# విద్యార్థులకు ఎటువంటి ప్రవేశపరీక్ష నిర్వహించ రాదు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఉచిత, నిర్భంద విద్యాహక్కు చట్టం (ఆర్‌టిఈ) 2009 సెక్షన్ 13 ప్రకారం ఒకటి నుంచి ఎనిమిదవ తరగతి వరకు విద్యార్థుల ప్రవేశం కోసం ఎటువంటి ప్రవేశ పరీక్షలు, స్క్రీనింగ్ టెస్టులు, టాలెంట్ టెస్టులు లేదా స్కాలర్‌షిప్ టెస్టులు నిర్వహించడం పూర్తిగా నిషేదించబడిందని, స్టేట్ సిలబస్, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ లేదా ఇతర ఏ సిలబస్ అనుసరిస్తున్నా పాఠశాలలకైనా ఈ నిబంధనలు వర్తిస్తాయని జిల్లా విద్యాశాఖ మంత్రి యం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సెక్షన్ 13(2)(బి) ప్రకారం మొదటి ఉల్లంఘనకు రూ.25వేలు, తదుపరి 50వేలు, తీవ్రతను బట్టి సదరు పాఠశాల గుర్తింపు రద్దు చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ పాఠశాలలైనా పరీక్షలు నిర్వహిస్తున్నా లేదా సెలవుల్లో పాఠశాలలు తెరిచినా, తక్షణమే వాటిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టి, చర్యలు తీసుకున్న నివేదికను జిల్లా కార్యాలయానికి వెంటనే సమర్పించాలని ఆదేశించారు.

# నడవలేని వృద్ధురాలికి వీల్ చైర్ వితరణ



వృద్ధురాలికి వీల్ చైర్మన్‌ను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త బ్యూరో

క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాస్ ఆధ్వర్యంలో సాయినగర్‌లోని నడవలేని వృద్ధురాలికి వీల్ చైర్‌ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్, మాజీ కో అప్షన్ సభ్యులు మున్వర్, సీనియర్ నాయకులు డిష్ ప్రకాష్, బోయ శ్రీనివాసులు, డివిజన్ ఇంచార్జ్ ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను తొలగించి గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుదాం

రాప్తాడు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

గ్రామాల్లో ఉన్న వ్యర్థాలను తొలగించేందుకు స్వచ్ఛరథం ఉపయోగించాలని స్వచ్ఛ రథంతో గ్రామాలు పరిశుభ్రం అవుతాయని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. గురువారం మండలంలో అన్ని గ్రామాలలో స్వచ్ఛరథం ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు స్వచ్ఛ రథం ఉపయోగ పడుతుంది అన్నారు. ప్రత్యేకంగా గ్రామాల్లో ఉన్న పొడి చెత్త నివారించేందుకు స్వచ్ఛ రథ వాహనం ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛ రథం వాహనం తిరుగుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న వ్యర్థ్యాలను తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఐసిఐసిఐ బ్యాంక్‌లో శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త బ్యూరో

పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో బి.ఎస్సి (హానర్స్) హార్టికల్చర్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచినట్లు ప్లేస్‌మెంట్ సెల్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజు నాయక్ తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంక్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్ ఫార్మర్ ఫైనాన్స్ పదవికి ఎస్.మాధవ కృష్ణ, కె.నికిత ఎంపికయ్యారు.

ఎంపికైన ఈ విద్యార్థులను రాయలసీమ ప్రాంతంలోని ఐసిఐసిఐ బ్యాంక్ బ్రాంచ్‌లలో ఉద్యోగాలకు నియమించనున్నారు. వీరికి సంవత్సరానికి సుమారు రూ.4,80,000/ వార్షిక ఆదాయం అందనుందని తెలిపారు. వారి కృషి, అంకితభావం కళాశాలకు గౌరవాన్ని తీసుకొచ్చాయని అసోసియేట్ డీన్ డాక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. డాక్టర్ అరవిందతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారిని అభినందించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె కూడా ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

# 24నుంచి వాసవి జయంతి సందర్భంగా మజ్జిగ పాకెట్ల వితరణ

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

వాసవి జయంతిని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని శ్రీనివాస నగర్‌లో ఉన్న శ్రీ సీతా రామాంజనేయ దేవస్థానం మూడు రోజులు పాటు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీ నుంచి 26 తేదీ వరకు దాతల సహకారంతో జరుగుతుందని, శ్రీవారి సేవకులు, ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి చేస్తారని ఆయన తెలిపారు. గత 9 సంవత్సరాలుగా శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా ఆర్యవైశ్యుల కులదైవత శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామన్నారు. కావున ఈ మహా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉచితంగా పాల్గొని ఆ వాసవి మాతకు, శ్రీనివాసుని ఆశీస్సులు పొందాలని ఆళ్లగడ్డ రాము ఆలయ ధర్మకర్త శ్రీవారి సేవకులు, ఆలయ కమిటీ నేతలు కోరారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హరి

శింగనమల ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయన పల్లి క్రాసింగ్ బ్రిడ్జి పైన గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని సి బండమీద పల్లి గ్రామానికి చెందిన పి హరి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారివివరాలు మేరకు మృతుడు హరి షో రూమ్ లో పని చేస్తూ జీవించేవాడని అతనికి భార్య. కూతురు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు మంజూరు చేయాలి - ఎఐటియుసి

కదిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వేసవిలో సెలవులు మంజూరు చేసేవిధంగా అంగన్వాడీ కేంద్రాలకు కూడా వేసవి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి, ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో గురువారం కదిరి తహశీల్దారు రెడ్డి శేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజినేయులు, ప్రాజెక్టు లీడర్లు సుశీల, భాగ్యలక్ష్మి, శారద, శాంతి, లక్ష్మి, మాధవి, లక్ష్మిదేవిలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

కదిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకాయూనిట్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిపో మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, తాలూకా యూనిట్ అధ్యక్షులు రాయాసం హరి ప్రసాద్ మాట్లాడుతూ.. హరితనేస్తం ద్వారా గతంలో వివిధ సేవా కార్యక్రమాలతోపాటు చలివేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరుపున చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గవిషయమన్నారు. కార్యక్రమంలో తాలూకా గౌరవాధ క్షులు ఫకృద్దీన్, కార్యవర్గ సభ్యులు ఆర్టిసి సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులలో పోషకాహార - లోపాన్ని అతిక్రమించేందుకే పోషణ్ పక్వాడ !



: పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రాప్తాడు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోగల వరిమడుగు లబ్ధిదారులు, గర్భిణులు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, అంగన్ వాడీ టీచర్లకు సంబంధించిన పోషణ పక్వాడ ప్రాజెక్టు స్థాయి సమావేశం గురువారం అంగన్వాడి సూపర్వైజర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఇంటి వంట ఆహార పదార్థాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆడబిడ్డను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదంతో ఆడబిడ్డకు జన్మనిచ్చిన 10 మంది తల్లులకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. బాలమేళ నిర్వహించి చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలింతలకు చిన్నారులకు ఉగ్గు తినిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

TO WHOM SO EVER IT MAY CONCERN I, ALTAF BASHA, Age 60 Yrs, Son of Allabakash, Residing at D.No. 1-4-265-2, Revenue Ward No 1, Ganga Nagar, Anantapuramu City & District do hereby declare that While I was shifting our luggage from Sai Nagar to Ganga Nagar in an Auto, I have lost my Original Sale Deed Bearing Doc No 5749/2021 Dated 13-05-2021 executed by my Vendor Bandaru Kiran Kumar has been lost by me.Hence as an alternative way I have also lodged a complaint to Anantapur III Town P.S. and obtained Non Tracable Certificate and also obtained certified copy of the same from S.R.Office, Anantapur. I hereby declare that I have not encumbered above sale deed Bearing Doc No 5749/2021 Dated 13-05-2021 to any third persons or bank and I am having perfect marketable title over the property.

M. Sreenivasa Pavan Kumar
Advocate, Anantapuramu.
Cell:9849212396

04ATP23_04ATP23.qxd 23-04-2026 PM 11:21 Page 1



# మహిళల రక్షణభద్రతకు కూటమి ప్రభుత్వ పెద్దపీట

## శక్తి యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి - భ్రూణహత్యలపై మహిళలు చైతన్యవంతులు కావాలి - బాల్య వివాహాల నిర్మూలనకు తల్లులదే బాధ్యత - మహిళల విద్యతోనే సమాజంలో ప్రాధాన్యత పెరుగుతుంది ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా ఎస్పీ జగదీష్


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు


ప్రసంగిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్


ర్యాలీలో జిల్లా ఎస్పీ జగదీష్ తో పాటు పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

సమాజంలో సగభాగమైన మహిళలపై జరుగుతున్న వేధింపులు, దాడులు, హత్యలు వంటి అమానవీయ ఘటనలను అరికట్టడం ద్వారా మహిళలకు సురక్షిత వాతావరణం కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. గురువారం పట్టణంలో మహిళా భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మహిళల సంక్షేమంపై జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మహిళా పోలీసులు, మహిళలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం గోవిందరాజులు కళ్యాణమంటపంలో భారీ మహిళా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

మహిళలు నిర్భయంగా జీవించే సమాజం నిర్మాణం ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలపై గౌరవం మన సంస్కృతిలో భాగమని, మహిళలు విద్యావంతులు అయితేనే నేరాల నియంత్రణతో పాటు సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చిన ఆయన, ఎలాంటి ప్రమాద పరిస్థితులు ఎదురైనా శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ నైపుణ్యా ల స ు ు అ ల వ ర ు చ కోవడం కూడా అవసరమన్నారు. బాల్య వివాహాలను అరికట్టి బాలికల ఉన్నత విద్యకు ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు. శక్తి యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో వినియోగిస్తే వెంటనే పోలీసు సహాయం అందుతుందని వివరించారు. ఫోన్ కదలికల ద్వారానే ప్రమాద సమాచారం పోలీసులకు చేరే విధంగా సాంకేతిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి మహబూబ్ బాషా మహిళా రక్షణ కోసం పోలీసు శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి మహిళల రక్షణకు కుటుంబం, సమాజం కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సిడి పిఓ నాగమణి ప్రమాద సమయాల్లో మహిళలు ధైర్యంగా స్పందించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి హేతేర్ భ్రూణహత్యలను అరికట్టడంలో మహిళలే ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ కుమార్, డీఎస్పీ రవిబాబు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రఅభివృద్ధి సాధ్యం..

## బీసీ ఎస్సీ ముస్లిం మైనార్టీలు వైసీపీ నుంచి టిడిపి పార్టీలో 25 కుటుంబాలు చేరిక
## టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి


తెదేపాలోకి చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

కొత్తచెరువు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ లో ఎస్సీ ఎస్టీ బిసి ముస్లిం మైనార్టీ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు కొత్తచెరువు మండల కేంద్రంలోని షాదీ మహల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సీ బీసీ ముస్లిం మైనార్టీలు చెందిన వైసిపి నాయకులు దాదాపు 25 కుటుంబాలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమక్షంలో, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు .టిడిపి సిద్ధాంతాలు నచ్చి కూటమి ప్రభుత్వం లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే వైసీపీని వీడి టిడిపిలో చేరుతున్నమని వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన రిజ్వాన్, ఆకిత్ ,ఇర్ఫాన్ ,మహమ్మద్ ,షఫీ ,చికెన్ రోషన్, జకివుల్లా ,ఫక్రుద్దీన్ ,సయ్యద్ ,అల్లా బకస్‌తో పాటు పలువురు పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించి వారిని అన్ని విధాలుగా ఆర్థికంగా రాజకీయపరంగా ఎదుగుదలకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. టిడిపి తోనే అభివృద్ధి సాధ్యమని భావించి వైసిపి నుంచి పార్టీలకు చేరిన వారందరికీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం మాత్రమే ప్రజల సంక్షేమం మరియు అభివృద్ధికి కట్టుబడి ఉందని, అందుకే ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. చేరిన ప్రతి కుటుంబానికి పార్టీ పరంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, కన్వీనర్ రామ కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆది నారాయణ జిల్లా టిడిపి నాయకులు సలక్క గారి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ రిటైర్డ్ టీచర్ నాగేంద్ర టైలర్ కొండప్ప ప్రసాద్ , మైనార్టీ నాయకులు అబ్బాస్ ఖాన్, సైకిల్ షాప్ బాబా ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వైసిపి నుంచి టీడీపీలోకి చేరిన వారిలో.. .శ్రీరాములు, ఆదిలక్ష్మమ్మ, మణికంఠ, కుళ్ళయప్ప, వేణు గోపాల్, కళావతి,కిష్టప్ప, ఉమాదేవి, జయమ్మ,ఆది నారాయణ, గంగరత్న, రెడ్డప్ప ,పెద్దన్న,వెంకట లక్ష్మమ్మ,నారాయణ స్వామి, శ్రీరాములు నారా యణ వెంకటలక్ష్మి అమ్మ హరి శ్రీనివాసులు భైరవ అంజనమ్మ కళావతి ఆంజనేయులు సాలెమ్మ చరణ్ సల్మాన్ ,బషీర్ అహ్మద్, షాకీర్ అక్రమ్ జావేద్ మహబూబ్ బాషా చాంద్బాషా పి భాష, నబి ,బాబా, ముబారక్ ఇమామ్ జాకీర్ జావిద్ ఆసార్ భాష మాది దుల్ల శమీ ఉల్లా నబి రసూల్ జాఫర్ వలి తో పాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.

# బిసిలకు ఇచ్చిన హామీలపై ఉద్యమిద్దాం

## - 26న జరిగే బిసి గళం సభను జయప్రదం చేద్దాం - పోస్టర్ల ఆవిష్కరణలో అనంత, ఎమ్మెల్సీలు

అనంతపునరం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయించేందుకై ఉద్యమిద్దామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో 26న వైసిపి బిసి విభాగం రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరగనున్న బిసి గళం బహిరంగ సభ పోస్టర్‌ను జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి ఇల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి, ఎమ్మెల్సీలు రమేష్‌యాదవ్, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వ ర్‌రెడ్డి, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, బిసి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్‌లతోపాటు బిసి నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారలోకి వచ్చిన నాటి నుంచి బిసిలకు తీరని అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. బిసి సంక్షేమానికి నిధులు కేటాయించక పోవడం వల్ల ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బిసిలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వైసిపి హయాంలో నాటి ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బిసిల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. రాజకీయ పదవుల్లో బిసిలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. అనంతపురం లో జరగనున్న బిసి గళం బహిరంగ సభను విజయవంతం చేద్దామని పిలుపు నిచ్చారు. వైసిపి హయాంలో బిసిలకు జరిగిన మేలును కూటమి ప్రభుత్వంలో బిసిల కు జరుగుతున్న అన్యాయాన్ని సభ ద్వారా విస్తృతం గా బిసిల్లోకి తీసుకెళ్దామని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# హనుమంతయ్య రచించిన పుస్తకాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

## పెన్షన్ భవన్ పై అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ


కవితా పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు


పుస్తకావిష్కరణ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

విశ్రాంత ఉపాధ్యాయుడు తిమ్మాపురం హనుమంతయ్య రచించిన పలు పుస్తకాలను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం పెన్షన్ భవన్‌లో పెన్షనర్ల సంఘం అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో పుస్తకా విష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హనుమంతయ్య రచించిన ఆయుర్వేద ఆరోగ్య చిట్కాలు, హనుమంతయ్య జోక్స్, వివిధ విజ్ఞాన విషయాలు, తిమ్మాపురం గ్రామ సేవా మందిర చరిత్ర, దేశభక్తి గేయాలు, చిరుధాన్యాలతో ఆరోగ్యం వంటి పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విశ్రాంతి తీసుకోవాల్సిన వయస్సులో కూడా సమాజానికి ఉపయోగపడే విధంగా ఆరోగ్యం, విజ్ఞానం, దేశభక్తి అంశాలపై పుస్తకాలు రచించడం హనుమంతయ్యకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు. ఈ పుస్తకాలను అంబేద్కర్ భవన్‌లోని గ్రంథాలయానికి అందజేయాలని సూచించారు.

పెన్షనర్లకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు పెన్షన్ భవన్ పై అంతస్తు నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హర్షధ్వనుల మధ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చౌలం మల్లికార్జున, మాజీ జెడ్పిటిసి కొల్లారప్ప, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, పెన్షనర్ల సంఘం నాయకులు మల్లికార్జున, తిప్పేస్వామి, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కేయూలో విద్యార్థులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి..

## - మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ వైస్ ఛాన్సలర్‌కు వినతి


విసికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ వైస్ ఛాన్సలర్ ఎన్.వి.ఆర్ జ్యోతి కుమార్‌ను కోరారు. గురువారం వర్సిటీలోనే వైస్ ఛాన్సలర్ చాంబర్‌లో విసిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి హాస్టల్లో త్రాగునీటి వసతిని ఏర్పాటు చేయడంతో పాటు కామన్ మెస్‌లో ప్లేట్లు, గ్లాసులు కూడా అందజేయాలన్నారు. సెంట్రల్ లైబ్రరీలో ప్రత్యేక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు అలాగే హెల్త్ సెంటర్లో డాక్టర్ 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్స్ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాళ్లకి సరైన న్యాయం జరిగేలా చూడాలని వైస్ ఛాన్సలర్‌ను కోరారు. ఇవే కాక గత మూడు సంవత్సరాలుగా వర్సిటీలో చేరే విద్యార్థుల సంఖ్య బాగా తగ్గిపోయిందని, అడ్మిషన్స్ పెంచేందుకు తగు నిర్ణయం తీసుకోవాలని దానికి మా వంతుగా సహాయ, సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన విసికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు సాకే భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, మాజీ కార్యదర్శి కె.లక్ష్మినారాయణ, జిల్లా నాయకులు కె.ప్రసాద్ రెడ్డి, ఎస్.తిరుపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఉపాధి కూలీలు ఎక్కడ..!

## - హిందూపురం మండలంలో లేపాక్షి ఉపాధి పనులు..!
## -- ఉపాధి హామీలో అంతులేని అవినీతి


సామాజిక తనిఖీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

సామాజిక తనిఖీ సమావేశం 2024-25కు సంబంధించి మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో గురువారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తప్ప ప్రజలు, కూలీలు ఒక్కరు కూడా లేరు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ్‌ప్రసాద్ హాజరయ్యారు. రాష్ట్ర ఆడిట్ ఆఫీసర్ మూర్తి టీం ముగ్గురు ద్వారా మండలంలో ఉపాధి హామీ ద్వారా జరిగిన పనుల వివరాలు నమోదు చేశారు. ఆ నమోదు వివరాలను జిల్లా అధికారికి తెలియజేశారు. జిల్లా అధికారి విజయ్‌ప్రసాద్ మాట్లాడుతూ పని దినాలు ఎందుకు కల్పించడం లేదని టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు చురకలు అంటించారు. మండలంలో ఉన్న నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లకు, 7 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు అందించారు. మండల వ్యాప్తంగా ఈజీఎస్ కింద 810 పనులు జరిగాయన్నారు. 6,55,05,197 రూపాయల పనులు జరిగినట్లు వివరించారు.

పిఆర్ కింద 59 పనులు 7,20,24,591 రూపాయలతో జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులను పరిశీలించడానికి వెళ్లిన డిఆర్పిలకు దిమ్మతిరిగే సంఘటనలు ఎదురయ్యాయి. లేపాక్షి మండలంలో చేయాల్సిన ఉపాధి పనులు హిందూపురం మండలంలో చేసినట్లు గుర్తించారు. అదేవిధంగా కొండూరులో ఎస్టీలకు సంబంధించిన గొర్రెల షెడ్లు రాగా బీసీలకు చెందిన వారికి గొర్రెల షెడ్లు ఏర్పరిచి బిల్లులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇలా చెప్పుకుంటూ వెళితే మండలంలో మొత్తం ఒక్కొక్క పంచాయతీకి దాదాపు లక్ష నుంచి రెండు లక్షల వరకు రికవరీ చేయాల్సి ఉంటుంది. మరి కొన్ని గ్రామాల్లో అయితే మామిడి మొక్కలు ఏర్పాటు చేయకపోయినా ఏర్పాటు చేసినట్లు బిల్లులు నమోదు చేశారన్నారు, మరి కొన్ని గ్రామాల్లో పనులు జరగకపోయినా పనులు జరిగాయని తెలిపారు. మండలంలో డైరెక్టర్ రికవరీ ద్వారా చోళసముద్రం గ్రామంలో 13,288 రూపాయలు, కంచిసముద్రం 10,019 రూపాయలు, బిసలమానేపల్లి 19 వేల రూపాయలు, కోడిపల్లి 6,090 రూపాయలు, లేపాక్షి 11 వేలు, మానేపల్లి 32,979, మైదుగోళం 1,458, పులమతి 14,041, కల్లూరు 46,957, కొండూరు 10 వేలు, నాయనపల్లి 8,054, సిరివరం 5,843 రూపాయలు రికవరీ చేసినట్లు డిఆర్పిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఏపీడి శివానందనాయక్, స్టేట్ ఆడిట్ ఆఫీసర్ మూర్తి, ఎంపిడిఓ శ్రీనివాస్, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, ఏపీఓ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఓణీ వేడుకల్లో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె


ఓణీ వేడుకల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

కదిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కదిరి పట్టణంలోని పద్మావతి కళ్యాణ మండపంలో గురువారం వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి కుమార్తె అఖిల ఓణి వేడుక కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారి అఖిలకు వారు ఆశీర్వాదాలు అందజేసి, ఆమెకు భవిష్యత్తులో మంచి విద్య, ఆరోగ్యం, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆప్యాయంగా పలకరించి వారితో యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు అక్కడే వారితో సెల్ఫీ దిగారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు మిత్రులు, స్థానిక నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు శరత్ కుమార్ రెడ్డి, పల్లె అరుణ్ కుమార్ రెడ్డి, రమణారెడ్డి, సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు కాలే నాయక్, సోమ్లా నాయక్, శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు స్నేహితులు వేడుకల్లో పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ



వార్షికోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక ఇన్ఫినిటీ స్కూల్‌లో 2 వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఎస్‌జేఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా ఫిజిక్స్ లెక్చరర్ డా. జి. వెంకట్ చలపతి హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్‌మెంట్ వచ్చే విద్యా సంవత్సరంలో ఆధునిక సదుపాయాలతో కూడిన స్పేస్ ల్యాబ్‌ను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ ఏ. మల్లిఖార్జున ,కారస్పాండెంట్ టి. లక్ష్మీదేవి, ప్రిన్సిపల్ జె. రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ ఎన్. మల్లిక పాల్గొన్నారు.

వారు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అలాగే తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషిని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# గ్లోవిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతం



ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో గురువారం యల్.యం.యస్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో గ్లోవిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 19 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు 1.78 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు సాధించారని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్. ఏ.వి.ప్రసాద్ మాట్లాడాతూ..ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కళాశాల ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ.శ్రీనాథ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్. సాయిరామ్, కంపెనీ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.